# యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మతులు

- మంత్రి తుమ్మల ఆదేశం



దెబ్బ తిన్న రోడ్ల పరిస్థితిపై అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి తుమ్మల

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల రహదారులు దెబ్బతినడంతో నష్టం భారీగానే జరిగింది. 944 చోట్ల రోడ్లకు గండ్లు పడి రాకపోకలు నిలిచిపోయాయి. దెబ్బతిన రోడ్లకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వర్షం తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో జాతీయ, రాష్ట్ర రహదారులకు మరమ్మతులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. రోడ్లపై కూలిన చెట్లు తొలగించి తాత్కాలిక మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. మరమ్మతుల పనుల కోసం అంచనా వ్యయం రూ.32.9 కోట్లు నిర్ణయించినట్టు తెలిపారు. పూర్తిస్థాయి మరమ్మతులకు అంచనావ్యయం రూ.866 కోట్లని మంత్రి తుమ్మల అన్నారు.

Thu, 29 September 2016
నమస్తే తెలంగాణ epaper.namasthetelangaana.com//c/13576124